క్లుప్తంగా

వైభవంగా శతఘటాభిషేకం



ప్రధాన కలశాన్ని తీసుకెళ్తున్న ఆచార్యులు

యాదగిరిగుట్ట: యాదాద్రి ప్రధానాలయంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా బుధవారం శతఘటాభిషేకం పూజలను ఆచార్యులు వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయంలోని ముఖ మండపంలో 108 బంగారు, వెండి కలశాలలో ఉన్న శుద్ధ జలం, సుంగ్రంధ ద్రవ్యాలను పోసి ప్రత్యేక పూజలు చేసిన ఆచార్యులు, వాటితో స్వయంభూ, ప్రతిష్ఠా అలంకారమూర్తులను అభిషేకించారు. స్వాతి నక్షత్రంలో భాగంగా భక్తులు కొండచుట్టూ గిరిప్రదక్షిణ చేశారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి–వెంకటేశం దంపతులు బుధవారం హైదారాబాద్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ప్రేంచందర్‌రెడ్డి ఉన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో జైకేసారం, అల్లాపురం తాజా మాజీ సర్పంచ్‌లు కొర్పూరి సైదులు, కొలను శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ.హన్నుభాయ్, ఎస్‌డీ.వహీద్ ఉన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు, నాయకులు ఎమ్మెల్యేను కలిసి కాంగ్రెస్‌లో చేరికపై చర్చించినట్లు సమాచారం.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా

రామన్నపేట : మండలంలోని బాచుప్పల గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొక్క క్రిష్ణవేణి పురుషోత్తంరెడ్డి బుధవారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గురువారం తన అనుచరులతో కలిసి రామన్నపేటలో ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.

చౌటుప్పల్ మీదుగా కేసీఆర్ కాన్వాయ్

చౌటుప్పల్: నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నిర్వహించనున్న రోడ్ షోలో పాల్గొనేందుకు బుధవారం మధ్యాహ్నం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ కాన్వాయ్‌తో చౌటుప్పల్ మీదుగా వెళ్లారు. మధ్యాహ్నం 3.30 గంటలకు హైదారాబాద్–విజయవాడ రహదారిపై చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటకు చేరుకున్నారు. అక్కడి నుంచి ఎక్కడా ఆగకుండా గ్రామాలు, కూడలి ప్రాంతాల్లో జనానికి అభివాదం చేస్తూ వెళ్లిపోయారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల గ్రామంలో జరుగుతున్న గ్రామ దేవాలయాల ఉత్సవాలు బుధవారం కొనసాగాయి. శ్రీశ్రీశ్రీ చండీకాంబా సోమేశ్వర స్వామి, శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయాల వద్ద ధ్వజస్తంభాలను ప్రతిష్ఠించారు. అనంతరం శ్రీచండీకాంబా సోమేశ్వర స్వామి దేవాలయంలో నవగ్రహా విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఉత్సవమూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. మోతె సోమిరెడ్డి–సరోజిని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మాపాపయ్య, మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, భాషబోయిన సత్యనారాయణ, కూరెల్ల రమేష్, బాలాజీ, శ్రీహరి, ఎర్కల స్వామి, అశోక్ పాల్గొన్నారు.

యాదాద్రిలో కొబ్బరికాయలు కొట్టే స్థలం మార్పు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహ స్వామి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు కొబ్బరికాయలు కొట్టేందుకు ప్రస్తుతం ఉన్న స్థలాన్ని అధికారులు మళ్లీ మార్చారు. ప్రధానాలయం ఉద్ఘాటన నుంచి నెల రోజుల క్రితం వరకు కొండపైన విష్ణు పుష్కరిణి చెంత గల శ్రీఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తులు కొబ్బరికాయలు కొట్టేవారు. కానీ దీనిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తూర్పు రాజగోపురం ఎదుట గల క్యూలైన్‌లోకి మార్చారు. కొబ్బరికాయలు కొట్టే దగ్గర నీరు డ్రెయినేజీలోకి వెళ్లి సమస్యగా మారుతుందని గమనించిన అధికారులు తిరిగి ఆంజనేయస్వామి ఆలయం వద్ద స్థలాన్ని ఏర్పాటు చేశారు. ఒకటి, రెండు రోజుల తరువాత ఆలయాధికారులు మరోసారి పరిశీలించి ఎక్కడ కొబ్బరికాయలు కొట్టాలనే విషయాన్ని వెల్లడించనున్నట్లు తెలిసింది.

మోసాలకు పాల్పడితే కేసులు

మోత్కూరు: వే బ్రిడ్జిలు, పెట్రోల్ బంకుల్లో తూనికలు, కొలతల్లో మోసాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి కె.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మోత్కూరు, గుండాల మండలాల్లో బుధవారం ఆకస్మికంగా పెట్రోల్ బంక్‌లు, వే బ్రిడ్జిలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూరులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంకులో 5 లీటర్ల పెట్రోల్‌కు 5 నుంచి 10 మి.లీ. పెట్రోల్ తక్కువగా వస్తుందని తనిఖీలో తేలిందని తెలిపారు. నాజిల్‌ను ఆపి వేయాలని ఆదేశించారు. తిరిగి స్టాంపింగ్ వేయించాలన్నారు. గుండాలలో 2 వే బ్రిడ్జిలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

భువనగిరి : పట్టణంలోని బాలురు జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో సీహెచ్ స్వాతి 933, ప్రవీణ్ 917, సీఈసీలో అర్చన 852, ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో శ్రావ్య 470లు మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ పాపిరెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జనరల్ విద్యార్థులు 47 మందికిగాను 25 మంది ఉత్తీర్ణత సాధించగా ఒకేషనల్ విభాగంలో మొత్తం 43 మందికి గాను 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో మొత్తం 69 మంది విద్యార్థులకు 66 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కేజీబీవీలో మొత్తం 39 మందికి 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.


శ్రావ్య, పీహెచ్‌టీ (470)

మానస, ఎంఎల్‌టీ, (481)

ప్రవళిక, ఎంపీసీ (445)


బి.అనూష, ఎంఎల్‌టీ (961)


ఎండీ కౌసర్, బైపీసీ (945)


అనూష, బైపీసీ (983)

రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో 47శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 52శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు ప్రిన్సిపాల్ బి.సంజీవ తెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంఎల్‌టీ ఒకేషనల్‌కి చెందిన డి.మానస 481(500), టి.లావణ్య 469, ఎంపీసీలో ఎ.ప్రవళిక 445(470), సీఈసీలో ఆర్.సంతోష 432(500), ఈటీ ఒకేషనల్‌లో ఉమామహేశ్వర్ 430(500)మార్కులు సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంఎల్‌టీ ఒకేషనల్‌లో బి.అనూష 961(1000), బైపీసీలో ఎండీ. కౌసర్ 945(1000), ఎంపీసీలో ఉదయ్ 916(1000) మార్కులు సాధించినట్లు తెలిపారు.

మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో..

మోటకొండూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో డొంకాని అనూష 983 మార్కులు, భానురేఖ 981, గాదె ఆకాంక్ష 975 మార్కులు, ప్రథమ సంవత్సరంలో ఓర్సు అఖిల 483, సృజన 471, హరిణి 464, కావ్య 462, మానస 420 మార్కులు సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో..

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో భానుప్రసాద్ 952, ప్రథమ సంవత్సరం బైపీసీలో చక్రి 423, ఎంపీసీలో సుమంత్ 441 మార్కులు సాధించారు. అదే విధంగా శ్రీ సరస్వతి కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం బైపీసీలో గుళ్లపల్లి శ్రావణి 945 మార్కులు, ఎంపీసీలో గర్దాసు సాయిదీపక్ 932 మార్కులు సాధించారు.


భానుప్రసాద్, ఎంపీసీ(952)


గుళ్లపల్లి శ్రావణి, బైపీసీ (945)

సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

యాదగిరిగుట్ట: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో సత్తాచాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జి.సౌమ్య 859, కె.అవినాష్ 800 మార్కులు సాధించారు. బైపీసీలో బి.రేఖ 905, డి.అపణ 901 మార్కులు, హెచ్‌ఈసీలో అశ్విని 823, పి.శోభా 818 మార్కులు, సీఈసీలో జె.అర్చన 880, కె.వైష్ణవి 754 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో జి.వంశీ 304 మార్కులు, బైపీసీలో ఎస్.శృతి 315, విజయ దుర్గా 297మార్కులు, హెచ్‌ఈసీలో ఎస్.శృతి 376, ఎస్.భాను ప్రసాద్ 331మార్కులు, సీఈసీలో బి.శృతి 374, బి.అఖిల 297 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రామానుజచార్యులు తెలిపారు. ద్వితియ సంవత్సరంలో 77.59శాతం మంది, ప్రథమ సంవత్సరంలో 28.45 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు.


బి.రేఖ, బైపీసీ (905)


జె.అర్చన, సీఈసీ (880)


జి.వంశీ, ఎంపీసీ (304)


ఎస్.శృతి, బైపీసీ (315)

లోతుకుంట మోడల్ కళాశాల..

వలిగొండ : మండలంలోని లోతుకుంటలోని తెలంగాణ మోడల్ కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. రాము ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో గడ్డం మేఘన 971మార్కులు , ఎంపీసీలో తోట అక్షిత 932మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో దొడ్డారపు లింగస్వామి 463, బైపీసీలో బండి మాధవి 424 ఉత్తమ మార్కులు సాధించి సాధించారని తెలిపారు.


గడ్డం మేఘన , బైపీసీ(971)


అక్షిత, ఎంపీసీ (932)

సత్తా చాటిన 'సర్వేల్' విద్యార్థులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గురుకుల కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 152మందికి 148మంది ఉత్తీర్ణత సాధించి 97.4శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 987మార్కులతో ఎం. జయంత్, బీపీసీలో 986మార్కులతో రవీందర్, ఎంఈసీలో 972మార్కులతో వి. వికాస్‌లు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరంలో బైపీసీలో విక్రమ్, అజయ్‌కుమార్‌లు 434మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో కె.నిరంజన్, వీ. తేజచారీ, పీ.లోకేష్‌లకు 466మార్కులు సాధించారు. ఎంఈసీలో ఉదయవెంకటసత్య కార్తీక్ 487 మార్కులు సాధించారు. కళాశాల అత్యుత్తమ ఫలితాలు సాధించిన సర్వేల్ గురుకుల కళాశాల నిలిచిందని ప్రిన్సిపాల్ సతీష్‌కుమారు తెలిపారు.


జయంత్, ఎంపీసీ,(987)


వికాస్, ఎంఈసీ, (972)


భవ్యశ్రీ , ఎంపీసీ, (967)


రూపశ్రీ, ఎంపీసీ, (942)

తగ్గిన ఉత్తీర్ణత శాతం

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం తగ్గింది. బుధవారం ఇంటర్ విడుదలైన ఫలితాల్లో ఆదర్శ పాఠశాల ప్రథమ సంవత్సరంలో 104మంది విద్యార్థులకు 30మంది విద్యార్థులే ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం 109 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 35మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 153మందికి 40మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 157 మంది విద్యార్థులకు 64మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఆదర్శ పాఠశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో రూపశ్రీ 942 మార్కులు, సీఈసీలో ఎస్. కావే 922 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బద్దుల భవ్యశ్రీ 967మార్కులు సాధించింది.

సెకండ్ ఇయర్‌లో 100శాతం.. ఫస్ట్ ఇయర్‌లో 98.76శాతం ఉత్తీర్ణత..


కె.శరణ్య (464/470)


కావ్యశ్రీ (987/1000)


గాయత్రి (987/1000)


సాత్విక (984/1000)


హన్సిక (983/1000)


ఎల్.శరణ్య (464/470)

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 72మంది విద్యార్థినులకు 100శాతం ఉత్తీర్ణులయ్యారు. వారిలో ఎంపీసీ విభాగంలో శ్రీహిత, కావ్యశ్రీ, గాయత్రిలు 987/1000 మార్కులు సాధించగా బైపీసీ విభాగంలో సాత్విక -984/1000, హన్సిక-983/1000 మార్కులు పొందారు. ప్రథమ సంవత్సరంలో 82మంది విద్యార్థులకు కు 98.76శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగంలో జంపాల ఉషశ్రీ-467/470, ఎల్. శరణ్య, కె.శరణ్యలు-464/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు. అదే విధంగా బైపీసీ విభాగంలో సింధుభార్గవి, సిరినయనలకు - 434/440 చొప్పున మార్కులు వచ్చాయి. ఉత్తమ ఫలితాలు సాధించడంపట్ల కళాశాల ప్రిన్సిపాల్ కె.సరోజమ్మ హర్షం వ్యక్తం చేశారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల హవా


లావణ్య బైపీసీ (969)


మేఘన ఎంఈసీ (745)

తుర్కపల్లి: మండలంలోని రాంపూర్‌తండాలో గల తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ విద్యార్థులు బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచారని ప్రిన్స్‌పాల్ మధుప్రకాశ్ తెలిపారు. ఎంపీసీలో భూక్య హారిక 942 మార్కులు మొరుగు ప్రసన్న 935 మార్కులు సాధించింది. సీఈసీలో తెల్లూరి శ్రీలత 854, మల్లెబోయిన మణిపాల్ 762 సాధించారు. ఎంఈసీలో జీవిలికపల్లి మేఘన 745, డేగల అరవింద్ 657 మార్కులు సాధించారు. బైపీసీలో తేజావత్ లావణ్య 969, మైత్రి 888 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో కోడూరి ఉషా 458 , మాధురి 434 మార్కులు సాధించారు. సీఈసీలో వంకరి భార్గవ్ 451, తెల్లురి మనీషా 297, బైపీసీలో సుంకరి మనీషా 399 మార్కులు, తాటికొండ చైతన్య 372 మార్కులు సాధించారు.

ఆలేరులో..


ఆకాంక్ష, సీఈసీ(922)


మిత్ర, బైపీసీ(973)

ఆలేరు రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కంప్యూటర్ సైన్స్‌లో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎ.మౌనిక 926మార్కులు, డైరీ సైన్స్‌లో మహేందర్ 926 మార్కులు సాధించినట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 82 శాతం, ప్రథమ సంవత్సరంలో 71 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ సునీత తెలిపారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో ఆకాంక్ష 922 మార్కులు సాధించిదని తెలిపారు. ఇంటర్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం 96 శాతం ఉత్తీర్ణత, ప్రథమ సంవత్సరంలో 90 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో మిత్ర, బైపిసీ(973), శ్రీవణి, ఎంపీసీ(984), పల్లవి, ఎంపిసీ(977), కావ్య, ఎంపిసీ(976)మార్కులు సాధించినట్లు తెలిపారు.

బొమ్మలరామారంలో..


బాంద్ర హారిక, ఎంపీసీ (460)


ఆర్.వర్షిత, ఎంపీసీ (920)

బొమ్మలరామారం : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థినులు సత్తా చాటారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బాంద్ర హారిక 460 మార్కులు, జి. ఉజ్వల 428, బైపీసీలో ఆర్. శైలజ 375, టి. స్వాతి 375, సీఈసీలో కొలిపాక శ్రావణి 417 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో ఆర్.వర్షిత 920, ఎం.హన్సిక 904, బైపీసీలో టి. శ్రీదేవి 814, సీఈసీలో పండుగ భార్గవి 856, సీఈసీలో పి. సంధ్యారాణి 801 మార్కులు సాధించారు. మండలంలోని మల్యాల గ్రామంలో కస్తూరిభా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల ఎంపీసీ మొదటి సంవత్సరంలో సీహెచ్ మానస 417 మార్కులు, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో అనూష 921 మార్కులు, బైపీసీలో ఎం. కీర్తన921 మార్కులు ,బైపీసీలో ఎం. కళ్యాణి 901 మార్కులు సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


ఫర్వీన్ కౌసర్‌కు స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు


ఎస్.లలిత, సీజీటీ (451)


సాజిద్, ఎంపీసీ (401)

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 59.18 శాతం, ద్వితీయ సంవత్సరంలో 92 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభా జస్టిస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ విభాగంలో ప్రథమ సంవత్సరంలో 77 శాతం, ద్వితీయ సంవత్సరంలో 89.5 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో పర్వీన్ కౌసర్ 961 మార్కులు, ఎంపీసీ విభాగంలో ఎం.డి.సాజిద్ 401 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఒకేషనల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులో బి.కల్పన 881 మార్కులు, ప్రథమ సంవత్సరంలో సీజీటీ విభాగంలో ఎస్.లలిత 451 మార్కులు సాధించిందని తెలిపారు. పర్వీన్ కౌసర్‌ను ప్రిన్సిపాల్ ప్రభా జస్టిస్, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

కస్తూరిబాగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో..

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 75 శాతం, ద్వితీయ సంవత్సరంలో 71 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు బుధవారం ఆ పాఠశాల ప్రత్యేక అధికారి సి.హెచ్.యాదమ్మ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 45 మంది ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపులో పరీక్షకు హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అఖిల 468 మార్కులు సాధించినట్లు తెలిపా రు. ద్వితీయ సంవత్సరంలో 28 మంది హాజరు కా గా సీఈసీ గ్రూపులో 20 మంది ఉత్తీర్ణత సాధించా రని తెలిపారు. కె.నాగమణి 885 మార్కులు (సీఈసీ) సాధించిందని తెలిపారు. ఎంపీహెచ్‌డబ్ల్యూలో నవ్య 877 మార్కులు సాధించిందని తెలిపారు.

గురుకుల పాఠశాలలో..

ప్రభుత్వ సాంఘీక, సంక్షేమ బాలుర జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 37 శాతం, ద్వితీయ సంవత్సరంలో 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకటస్వామి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో బైపీసీలో 30 మందికి 11 మంది ద్వితీయ సంవత్సరం బైపీసీ గ్రూపులో 17 మందికి 13 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.

బాలికలదే పైచేయి..


బి. భార్గవి ఎంపీసీ 975


చందు, ఎంపీసీ 969


అక్షయ్ కృష్ణ, సీఈసీ (952)


లిఖిన్, బైపీసీ (950)

భూదాన్‌పోచంపల్లి : ఇంటర్ ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 117 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 51 మంది(43.6శాతం) ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 141 మందికి గాను 81 మంది విద్యార్థులు ఉత్తీర్ణత (57.4 శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో ఎంపీసీ విభాగంలో బిట్ల భార్గవి (975/1000) మార్కులు, బైపీసీలో బొమ్మ లిఖిన్ 950/1000) మార్కులు, సీఈసీ విభాగంలో రుద్ర అక్షయ్‌కృష్ణ (952/1000) మార్కులు, సీజీఏ ఒకేషనల్ కోర్సులో గోరుగంటి అనూష (898/1000) మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అదేవిధంగా ఫస్ట్ ఇయర్‌లో ఎంపీసీలో వంగూరి పావని(461/470) మార్కులు, బైపీసీలో కేతావత్ పూజిత (373/440) మార్కులు, సీఈసీలో పి. దివ్య(406/500) మార్కులు, సీజీఏ ఒకేషనల్ గ్రూప్‌లో దాసుగారి అభిచరణ్ (436/500) మార్కులతో టాపర్‌గా నిలిచారు.

మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల కళాశాలలో ..

మండల పరిధిలోని దేశ్‌ముఖిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో సెకండ్ ఇయర్‌లో 47 మంది విద్యార్థులకు గాను 33 మంది (70శాతం), ఫస్ట్ ఇయర్‌లో 36 మందికిగాను 24 మంది(66.67శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో ఎంపీసీ విభాగంలో కుంచం చందు (969/1000) మార్కులు, టి. నితిన్ (951/1000) మార్కులు, బైపీసీ విభాగంలో పి. వసంత్ (944/1000) మార్కులు, కె. కార్తిక్ (897/1000) మార్కులతో టాపర్‌గా నిలిచారు. అలాగే ఫస్ట్ ఇయర్‌లో ఎంపీసీలో బి. గణేశ్(461/470) మార్కులు, కె. శివ(447/470) మార్కులు, బైపీసీలో డి. శివకేశవ (402/440) మార్కులు, బి. రాజేశ్‌రెడ్డి (392/440) మార్కులు సాధించారు.

మోడల్‌స్కూల్‌లో తగ్గిన ఉత్తీర్ణత శాతం

మున్సిపాలిటీ పరిధిలో గల మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గింది. కేవలం 35.64 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. సెకండ్‌ఇయర్‌లో 115 మందికి గాను 39 మంది(33.91శాతం), ఫస్ట్ ఇయర్‌లో 99 మందికిగా 37 మంది (37.37శాతం) ఉత్తీర్ణత సాధించారు.

ఇంటర్‌లో 'శ్రీ వైష్ణవి' విజయకేతనం


ఆయేషా బేగం, ఎంపీసీ (991)


సాయికృతి, ఎంపీసీ(466)

భువనగిరి : పట్టణంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఆయేషా భేగం 991మార్కులు , బైపీసీలో షిఫా అహ్మద్ 986, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్ సాయికృతి 466మార్కులు , బైపీసీ విభాగంలో మచ్చ భవ్య శ్రీ 436 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధిర మల్లేశం అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో 'వీఆర్' ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అయ్యప్ప

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని వెంకటరమణ(వీఆర్) కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో దాసి మానస, బైపీసీ (987మార్కులు), పి.నిఖిత, సీఈసీ (980), అశ్విని సీఈసీ (886)మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సాయియా తబస్సుమ్ (463), మెలంగి హన్నా హెలన్ (423)పి.ఉదయ్, సీఈసీ(368) మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప పాఠశాల ఆవరణలో అభినందించారు. అన్నారు. ఆయన వెంట వైస్ ప్రిన్సిపాల్ రాజు, కమలాకర్, పరుశరాములు, సునంద, కృష్ణ, ఉప్పాచారి, జ్యోతి, రమేష్, ఇందిర, సింధు ఉన్నారు.

కృత్రిమ మేధతో మమేకమవ్వాలి

చౌటుప్పల్ : కృత్రిమ మేధతో విద్యార్థులు మమేకం అవ్వాలని ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. పట్టణ కేంద్రంలోని ట్రినిటీ స్కూల్‌లో బుధవారం జ్ఞాన యాత్ర (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. 2023–24 విద్యాసంవత్సరంలో రూపొందించిన పలు రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమంలో కృత్రిమ విద్యా సంచాలకులు నందిని, శివరాణి, శ్రీవాణి, అనూష, నీరజ, మాలిక్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డి దగ్ధం

మోటకొండూర్: మండల పరిధిలోని రాయికుంటపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని రైతు నక్కిర్త ఉప్పలయ్య చెందిన 120కట్టలు, మక్త బావి వద్ద 4ఎకరాలలో గడ్డి దగ్ధమైంది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలార్పారు.

సమస్యలు పరిష్కరించాలి

గుండాల : సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు దేవనబోయిన లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట ఎంఐఎస్ డి.నరేష్, బసవలింగం, ముత్తయ్య ఉన్నారు.

మామిడి తోటలో అగ్ని ప్రమాదం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని రామాజీపేట మధిర గ్రామమైన అహ్మద్‌నగర్‌కు చెందిన రైతు మంచాల భిక్షపతి మామిడి తోటలో బుధవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రైతు భిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం తోటకి వచ్చి చూసేసరికి తోటలో మంటలు కనిపించడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించినట్లు తెలిపారు. ఎకరం మామిడి తోట దగ్ధమైంది. విషయాన్ని ప్ర భు త్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లగా బా ధిత రైతును ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

రేపు జాగృతి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

భువనగిరి : పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలలో ఈ నెల 26న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జాబ్ మేళా ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సెల్ నంబర్ 9848450474, 9948782809లను సంప్రదించాలన్నారు.

సామూహిక ఉపనయన మహోత్సవం

భువనగిరి : పట్టణంలోని అండాల్ నగర్‌లో గల శ్రీ త్రిశక్తి మహా గాయత్రి ఆలయంలో శ్రీ వేదోక్త దక్షిణకాళీ సేవా ట్రస్ట్ హైదరాబాద్ శ్రీ దివ్యజ్ఞాన గురూజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక ఉపనయన మహోత్సవం బుధవారం ప్రారంభమైంది. కార్యక్రమంలో సిద్ధాంతి గౌరిబట్ల రామకృష్ణ శర్మ, ప్రవీణాచార్యులు, వెంకటేశ్వరరావు, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, భాస్కర్‌రావు, భానుప్రకాష్, రమేష్, రామకృష్ణరావు పాల్గొన్నారు.

డబ్బులు, మద్యం పంచకుండా గెలవాలి

భువనగిరి టౌన్ : లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేవారు ఓటర్లకు డబ్బులు, మద్యం పంచకుండా గెలవాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్ మహారాజ్ అన్నారు. పట్టణంలో బుధవారం డీఎస్పీ అభ్యర్థి కొంగరి లింగస్వామి నామినేషన్ సందర్భంగా పట్టణంలోని జగ్జీవన్‌రాం, అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రహమాన్, నల్ల నరేందర్, వెంకన్న, రవీందర్, గాలయ్య, బాలు, అశోక్ యాదవ్, సంజీవ, రాఖేష్, మహేష్, శ్రీకాంత్ ఉన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసి లోక్‌సభ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 75 వేల మెజార్టీ ఇవ్వాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మోత్కూరులోని ఆర్యవైశ్య భవన్‌లో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాబోయే ప్రధాన మంత్రి రాహుల్‌గాంధే అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మోదీ చేసింది ఏమీ లేదన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ బీఆర్‌ఎస్‌గా మారగానే బొందలగడ్డగా మారిందన్నారు. 100 రోజుల్లోనే నియోజకవర్గంలో రూ.193 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ అభిషేక్‌రెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, గుండగోని రామచంద్రు గౌడ్, బాలరాజు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, వెంకట్ గౌడ్, వెంకటేశ్వర్లు, సమీర్ పాల్గొన్నారు.

కూలీలకు రూ.300 వేతనం అందేలా చూడాలి

ఆలేరు రూరల్: ఉపాధి హామీ కూలీలకు రోజు వారీగా రూ.300 వేతనం అందేలా చూస్తూ గ్రామాల్లో ఎక్కువ మంది పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓ ఎంఏ.క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమీక్షలో ఏపీడీ శ్యామల, ఎంపీడీఓ సత్యేంద్రప్రసాద్, ఎంపీఓ సలీం, ఎంపీడీఓలు, ఏపీఓలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు పాల్గొన్నారు.

పైళ్ల మల్లా రెడ్డికి నివాళి

వలిగొండ : మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు పైళ్ల మల్లారెడ్డి వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు ,మద్దెల రాజయ్య,సిర్పంగి స్వామీ, పల్లి సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి, సురేందర్, కొండే కిష్టయ్య, కవిడే సురేష్, వెంకట్ నారసింహా రెడ్డి, ముత్యాలు, గరుదాసు నర్సింహా, వేముల నాగరాజు, రాదారపు మల్లేశం, పాండు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.